# లౌ...లౌ... అండ్ ది లవ్

రాళ్ళబండి కవితాప్రసాద్

........ఇప్పటికైనా నే చెప్పింది ఒప్పుకుంటారా ఆంటీ!....మేరీ ఎటో వెళ్ళిపోయింది. జనం మాటల్లో చెప్పాలంటే లేచిపోయింది....! ఎవరితోనో చెప్పనా?.... మీ హాస్పిటల్ కాంపౌండర్ సత్యంతో.... అలా ఆశ్చర్యపడకండి.... ఆఁ.... వాడే....! బక్కగా...., నల్లగా...., స్ఫోటకం మచ్చల్తో షాబీగా ఉంటాడే.... అతనితోనే- మేరీకి భుజాలదాకా వస్తాడు వాడు.

నేను, మేరీ ఆ రోజుల్లో మీ గదిలో రహస్యంగా ముద్దుపెట్టుకుంటుంటే వాడు తలుపు దగ్గర కాపలా కాస్తుండేవాడు!


వాడితోనే లేచిపోయింది....!!

ఆనాడు మీరు చెప్పారు కాబట్టి మేరీ మెళ్లో తాళి కట్టాను. లేకపోతే ఆ తాళి నాకన్నా ఏడేళ్ళు పెద్దయిన మీ మెళ్ళో కట్టేవాణ్ణి! మీ ఆరేళ్ళ బాబుకు తండ్రినయ్యేవాణ్ణి!! ఆ సంగతలా ఉంచండి.

పెళ్ళికి ముందు, మేరీ గురించి ఎన్ని చెప్పారు మీరు!! మేరీ నన్ను గాఢంగా ప్రేమిస్తుందనీ, మేరీలాంటి ఆడపిల్ల జీవితంలో తొలి ప్రేమకు ఎంతో విలువిస్తుందనీ, ప్రియుడు మంచాడైతే తుదిశ్వాస విడిచేదాకా వాణ్ణి మర్చిపోలేదనీ. ఆ ప్రియుణ్ణి భర్తగా పొందితే అతడి జీవితాన్ని స్వర్గం చేస్తుందనీ. అనీ. నాలాంటి భావుకుడికి మేరీలాంటిది భార్యయితే ఓహ్!.... అని ఎంత మురిపించారు!!

నేనప్పటికీ మీతో చెప్పాను.... మేరీకి నాలోని భావుకత్వం కాదు నచ్చింది.... అసలంటూ భావుకత్వం ఒకటుందని మేరీకి తెలియదనీ, ఆమెకు కేవలం నాకున్న బ్యాంక్ ప్రొబెషనరీ ఆఫీసర్ ఉద్యోగం నచ్చిందనీ, ఐదడుగుల పదంగుళాల ఎత్తున్న నా ఎర్రని దృఢమైన శరీరం నచ్చిందనీ, ఉంగరాల జుట్టు నచ్చిందనీ, ఇంకా.... పచ్చిగా చెప్పాలంటే నాలోని మగతనం నచ్చిందనీ, అంతేనా.... కాదు- ఇక, నాకు ఇల్లాలైతే ఏ.సి. బెడ్‌రూం హుందాతనానికి. డబుల్ కాట్ ఫోం బెడ్ల స్టేటస్‌కు, కలర్ టీవీ, వీసీఆర్ ఓనర్‌షిప్పులకు, మొజాయిక్ ఫ్లోరింగ్ ఉన్న డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ డీసెన్సీకి, ఫ్రిజ్‌కి వగైరా వగైరాలకు.... అధికారిణిగా అవుతుందనీ.... ఇంకా— వయసు పొంగుతో కోరికలు రేగే తన పడుచుదనానికి ధీటైన మగాడు దొరుకుతాడనీ అనుకుంది.

నిజం చెప్పొద్దూ.... ఆంటీ!.... మేరీ దగ్గరగా ఉంటే, మీకిచ్చిన మాట కోసం ఆగాను కానీ లేకపోతే ఎప్పుడో. ఫస్ట్‌నైట్ రోజే



...లేవి లాగించి ఉందేవాణ్ణి! షీ ఈజ్ సో ఎక్సైటింగ్.... రేదర్.... మీ మాటల్లో చెప్పాలంటే షి ఈజ్ సో సెక్సైటింగ్!.... అలా నవ్వకండి.... మీరు నవ్వుతుంటే నేను తట్టుకోలేను. పిచ్చి ముద్దు పెట్టుకుంటాను. అదిగో అలా చూడకండి- ప్లీజ్!.... ఇవ్వాళ ఈ గులాబిరంగు చీరలో మరీ అందంగా ఉన్నారు అలా డ్రెస్సింగ్ టేబుల్ కేసి చూసుకుంటారే! నాకేసి వినండి....

అసలు, ఈ టీనేజీ ఆడపిల్లలంతా తొలి చూపు, తొలి ప్రేమ అంటూ మెలికలు తిరుగుతూ, గుండెల్లో గుసగుసలుపోతూ, దొంగ ఫీలింగులు పోతుంటే నాకు మా చెడ్డ నవ్వొస్తుందంటే మీరొప్పుకోలేదు.

"పరువాల వాకిట్లో ఎగిరే
వాళ్ళ పవిటలు సీతాకోకచిలుక రెక్కలు
లేత భావాల్తో వాలే,
వాళ్ళ ప్రేమలు మకరందపు చుక్కలు!"

అంటూ కవిత్వం చెప్పారు.

మీరు తప్పు చెప్పారంటీ! అంతా మీలాగే సిన్సియర్‌గా ప్రేమిస్తారనుకున్నారా? ప్రేమించడం అంటే మాటలు కాదు మేడం! దానికి ఎంతో సంస్కారం కావాలి.... హృదయ వైశాల్యం కావాలి.... శరీరాన్ని మించిన మనోసౌందర్యం కావాలి.... అనుభవాంతో గూడుకట్టుకుని, అందులో అనుభూతుల్ని పెంచుకునే గుండె కావాలి.... అంతేకాని—

ఛాతీమీద వెంట్రుకల్ని, బరువైన మనీ పర్సునీ, బలమైన కండరాల్ని, మృదువైన మాటల్నీ, సెక్స్‌ప్రేరకంతో తాకే పెదవుల్ని, స్పర్శలో, ఊహలో అనుభవించడంలో పొందే ఓ ఖుషీ తిమ్మిరికి 'ప్రేమ' అని పేరుపెట్టుకుని, ఆ తిమ్మిరితనానికి బానిసలై- పెంటరిగా- పార్కుల్లో, సందుల్లో, గొంది మూలల్లో, లాడ్జింగుల్లో వెదికుండి, కలుసుకుని 'తిమ్మిరి' తీర్చుకునే తత్వాన్ని ప్రేమంటారా? ట్రాష్! లవ్ బిగిన్స్ విత్ సెక్స్- లవ్ లాస్ట్స్ విత్ సెక్స్. ఇఫ్ దేర్ ఈజ్ నో సెక్స్ దేర్ విల్ నాట్ బి ఎనీ లవ్!

ఆగండి....! మీరు చెప్పబోయేది, అడగ


## జాకీష్రాఫ్‌కు హిట్ చిత్రం లభిస్తుందా!

[illegible]



[illegible]

వి.శేషాద్రి





## నగలషాపు

నడుస్తున్న నగలషాపులా వుంటుంది రేఖ. ఆమె నటించిన పాత్రలు నేనైతే చచ్చినా ఒప్పుకోను. ఖూన్ భరీమాంగ్‌లా ఆమె పార్థన కేబ్రా డాన్సర్. రేఖ చూపినట్లు నా తొడలు నేనెప్పుడూ చూపలేను. అంగప్రదర్శనంటే నాకయిష్టత. ఇంతెందుకు రేఖ వార్డ్‌రోబ్ ఖర్చంతా భరించేదెవరు? పాపం ప్రొడ్యూసర్సేగా! అయినా నేను గొప్ప నటిని అని ఎవరన్నా తనకు తాను అన్నారంటే అంతా ఆమెను గొప్పనటి కాదని అనుకుంటున్నారని అర్థం. ఆత్మవిశ్వాసం పోయినవాళ్ళే ఇలాంటి స్టేట్‌మెంట్స్ ఇస్తారని రేఖ గురించి ఢంకాబజాయించి మరీ చెబుతుంది రాఖీ.

—లక్ష్మి

పోయేది నాకు తెలుసు. మనిద్దరి మధ్య ఉన్నది ఏమిటా.... సెక్సా? అవి! ఖచ్చితంగా చెప్పనా 'సెక్స్యుయల్ లవ్ అండ్ లవబుల్ సెక్స్'.

మీరు డాక్టర్‌గా ప్రాక్టీస్ పెట్టిన కొత్తలో మీదగ్గర నా తొలి పరిచయం పేషెంట్‌గా. తర్వాత గోపీచంద్, తిలక్, కృష్ణశాస్త్రిలమీద గమ్మత్తయిన ఎనాలిసిస్ చేసి నాతో చర్చించి సాహితీ మూర్తిగా దర్శనమిచ్చారు. తర్వాత సంస్కార వంతమయిన ఇల్లాలుగా ఆతిధ్య మిచ్చారు. పుట్టినరోజు పండుగ నాడు నన్నొక్కర్నే పిలిచి సౌందర్య దేవతగా అలరించారు. అప్పటిదాకా "ప్లెటోనిక్ లవర్"గా నా మనస్సుతో కాపురం చేస్తున్న మీరు నా ప్రేమ భవనానికి కొత్త దరవాజాలు తెరుస్తూ మనసుకున్న భయం రిబ్బన్ కత్తిరించి కొత్తరకం "వే ఆఫ్ లైఫ్"ని ప్రారంభించారు....

మీరు మీ కథ చెప్పారు. అది ఇప్పుడు చెప్పడం ఎందుకు గాని, ఆధునిక యుగంలో స్త్రీ ఒంటరిగా మిగలడానికి ఉన్న బలమయిన కారణమే మీ విషయంలోనూ కదూ....

ఎందుకో ఆ రోజు తొలిసారి మీ కథ మీరు చెప్పినప్పుడు మిమ్మల్ని తాకాలని పించింది. తాకాను. నాకన్నా పెద్దదయిన మిమ్మల్ని కౌగిలించుకోవాలని పించింది. కౌగిలించుకున్నాను. విశాలమయిన మీ వీపు మీద అరచేతితో అలా అలా పామాలని పించింది. పామాను. ఇంకా.... అంతా ఎందుకులేండి... అలా ఎందుకు చేశాను?.... ఓ చిన్న ఉదాహరణ చెప్పనా....!

తనకిష్టమయిన ఒక తోటలో ఓ సీతాకోక చిలుకకు పరిచయమైందనుకోండి- ఆ తోటలో రోజూ ఒకే పువ్వును చూస్తూ, దానిమీద ఎగురుతూ కాలం గడిపే ఆ సీతాకోకచిలుక, ఆ పువ్వులోని మకరందాన్ని జుర్రెయ్యకుండా, అలా అలా చూస్తూ ఓ రోజు- తమకంలో ఆ పువ్వుని తనివి తీరా ముద్దాడిందనుకోండి- ఆ సీతాకోక చిలుక ఏ భావంతో పువ్వుని తాకిందో అదే భావంతో నేను మిమ్మల్ని తాకాను. ఆత్మీయంగా!.... అప్పుడు నాలో తిమ్మిరి లేదు- కోరిక లేదు- కేవలం ప్రేమ! కానీ తాకిన క్షణంలో పుట్టిన ప్రేమ క్షణంలో మాయమైంది. దాని స్థానంలో "మరేదో" ప్రవేశించింది.

మీ ఉన్నతమైన వక్షస్థలంమీద ప్రేమ నిలబడదు. సెక్స్ నిలుస్తుంది. మీ బుగ్గల మీద కదలాడే భావాలు కనపడప్పుడు.... వెచ్చని ముద్దులు చేసిన తడి తడి రూపాలు నిలుస్తాయి. శంఖంలాంటి మీ మెడలోంచి కోకిల కుజితాల ధ్వని కంటే దాన్ని నా మెడతో పెనవేసే స్పృహ నిలుస్తుంది. సెక్స్ బలమై ప్రేమ "ఫేడౌట్" అవుతుంది....

ఆ "ఏడు నిముషాలు" గడుస్తాయి. అపుడు సెక్స్ "ఫేడౌట్" అయి ప్రేమ మనసు తెరమీదకొస్తుంది.

ఇదంతా "అన్‌కాన్షస్"లో "ఇన్ వాలెంటరీ"గా జరిగిపోతుంది. ఈ ప్రేమ సెక్సుల "ఫేడౌట్" జూమ్ ఇన్‌ల మధ్య జరిగే, నడిచే అమూల్యమైన కాలాన్ని "రసానుభూతి" అంటారేమో కదూ....

సారీ: శాఖాచంక్రమణం జరిగినట్లుంది- మేడం! అదేంటి? అలా బెడ్ మీదికి ఎక్కేస్తున్నారు. మీ వన్నెని నడుముకు కూర్చోని కూర్చోని నెప్పిపుట్టి బెడ్ మీద రిలాక్సవుతున్నారా....దట్సగుడ్! రిలాక్.... రిలాక్స్‌గా వినండి.

నా పెళ్ళికి ముందు మేరీ మీతో ఏమనేది గుర్తుతెచ్చుకోండి. గుర్తుతెచ్చుకోడం ఎందుకు మీ డైరీలో ఆ రోజు పేజీ చదివితే పోలా.... ఏదీ.... ఎక్కడుంది మీ డైరీ.... బీరువాలో విశ్వనాథ సత్యనారాయణగారి 'వేయిపడగలు' పుస్తకం పక్కనుంచుతారు కదూ ఎప్పుడూ. ఆగండి.... నేను తీసి చదువుతా. ఆఁ.... దొరికింది.... ఇదే కదూ పేజీ.... మీ డైరీలో ఓ పేజీ! చదువుతా వినండి.... అలా బెడ్ మీద కోర్లాపడుతున్నారేం?!.... సరే వినండి....

* * *

జనవరి 26, 1988

ఈ రోజు కూడా మేరీ రాత్రిపూట వచ్చింది అతదేమన్నాడని అడిగింది. అతనికి ప్రేమ మీద నమ్మకం లేదనీ, సెక్స్ కోరికల్తో వయసులో ఉన్న ఆడ, మగపిల్లలాడే నాటకం ప్రేమనీ, అతడనుకుంటున్నాడనీ చెప్పాను. కానీ ఆ పిల్ల వినదే. 'సెక్స్' లేకపోయినా అతణ్ణి ప్రేమిస్తానంది. మధ్యాహ్నం అతడొచ్చాడు. వీళ్ళిద్దరి మధ్యా నేను రాయబారిలా ఉన్నట్లున్నాను. నిజంగా అతనంటే నాకెంతో 'ఇష్టం!' కానీ నా విధి వక్రించింది. నేనతణ్ణి చేసుకుని, అతడి భవిష్యత్తు పాడుచెయ్యలేను- కానీ, నాకతడు కావాలి.... శారీరకంగానేకాదు మానసికంగా కూడా అతడి సాన్నిహిత్యం నాక్కావాలి.... మరి మేరీ!?.... మేరీని అతడు పెళ్ళాడి ఇక్కణ్ణుంచి వెళ్ళిపోతే ఒక రకంగా మంచిదేమో! సమాజంలో పేరున్న ఈ డాక్టరమ్మకీ, కుర్రాడికీ మధ్యగల సంబంధం ఇప్పటికే జనం నోట్లో నానిపోతోంది. అది నాకూ మంచిది కాదు! అతడికీ మంచిది కాదు అందుకే అతణ్ణి పెళ్ళిచేసుకోమని చెప్పాలి. మేరీ మంచిపిల్ల!"

* * *

పేజీ తిప్పేస్తున్నానేంటి.... తర్వాత మీరు నన్ను కన్విన్స్ చేశారు. మీ వాక్చాతుర్యంతో! ఇదిగిదిగో.... ఈ పేజీ చదువుతాను- వినండి నెల తర్వాత మీరే రాశారు....

* * *

ఫిబ్రవరి 25, 1988

.......ఇదేంటి పిల్లాడు? మేరీని పరీక్షిస్తాడట! ప్రేమను పరీక్షిస్తాడట! ప్రేమించి, పెళ్లాడేసి తాకకుండా ఉంటే ఎంతకాలం ఆమె అతణ్ణి మనస్ఫూర్తిగా ప్రేమిస్తుందో చూస్తాడట! ఈ విషయం మేరీకి చెప్పొద్దట! ఆమెకు తెలియకూడదట! ఆమె కనక నిజంగా ప్రేమిస్తే అతడు సెక్సువల్‌గా పనికిరాడని తెలిసినా అతనితో ప్రేమగా ఉండాలట! అదీ అతని వాదన! ఏమౌతుందో చూడాలి. నెక్స్ట్ వీకే పెళ్ళి!!

* * *

అలా జరిగింది కదాంటే పెళ్ళి- పెళ్ళి అయింది. ఫస్ట్‌నైట్ రోజు.... పగలంతా సరదాగా గడిపాం.... షికార్లు కొట్టాం.... పార్కులో కొబ్బరిచెట్టు వెనక.... క్రోటన్ పరుసల వెనక.... మన్మథంగా తాకి చెప్పగొట్టాను.... ముద్దాడాను.... మీకు తెలుసుగా నేను 'ప్రిపరేటరీ సెక్స్'లో ఎంత ఘనుణ్ణో! అవన్నీ చేశాను.... ఆ రాత్రి మాత్రం 'ఫెయిల్' అయినట్లు నటించాను. నిజం చెప్పొద్దూ....

EDITED, PRINTED AND PUBLISHED BY D. BHEEM REDDY FOR KAKATIYA PUBLICATIONS, 5-8-55/A, NAMPALLY STATION ROAD, HYDERABAD-500 001. PHONE: 234181 AND PRINTED AT M/s CARD BOX COMPANY QUALITY OFFSET PRINTERS, HYDERABAD- 500 001. PHONE: 231718 VIJAYAWADA OFFICE: SUPER BAZAR STREET VENKATESWARA PURAM, VIJAYAWADA-520 010. MADRAS OFFICE: 182 NORTH USMAN ROAD, T.NAGAR, MADRAS-600 017, PHONE: 447940.

అలా నటించడం ఎంత కష్టమైందో! పరువాలకు పట్టపగ్గాలు లేకుండా యవ్వనం విచ్చలవిడిగా పరుచుకున్న గదిలో... ఆ రాత్రి.... మంచమ్మీద సెక్స్‌లో ఫెయిలయినట్లు నటించడమంటే సామాన్యమా....! అదీ భార్యతో!

మూడు రాత్రులూ అలాగే గడిచాయి.... సారీ.... గడిపాను! నాలుగో రోజు మేరీ మీ దగ్గరకొచ్చి మిమ్మల్ని కౌగలించుకుని ఏడ్చేసింది కదూ....! జీవితం పాడై పోయిందని బాధపడింది కదూ....! బ్రతుకు నాశనమై పోయిందని కుమిలి కుమిలి దిగులు దిగులుగా దిగులుపడ్డది కదూ....! మీరు సర్దిచెప్పారు డాక్టరుగా! కొంతమంది మగాళ్ళు అంతే అవుతారని, ఆర్నెల్లు ఓపిక పట్టమని- 'సెక్స్' జీవితానికి ముఖ్యం కాదని కూడా ఉపదేశించినట్లున్నారు....

ఈ ఆర్నెల్లకాలంలో నేను ఆమెకు 'సెక్స్' తప్ప అన్నీ సమృద్ధిగా అందించాను. సరదాలు తీర్చాను.... అవసరాలన్నీ అమర్చాను.... మనిషికీ మనిషికీ మధ్య స్నేహం ఎంత తియ్యగా ఉంటుందో రుచి చూపించాను. కానీ తనకు 'అది' కావాలి. ప్రేమ ఎంత గొప్పదో ఎలా ఉంటుందో చెప్పి తనివితీరా చూపాను. తీర్చాలని చూశాను. కానీ తనకు 'అదే' కావాలి. తనకు హిమాలయ పర్వతమంత ధైర్యాన్ని, అండనీ ఇచ్చాను. కానీ తనకు 'అది' లేనిదే ఆ ధైర్యం, అండ, అన్నీ మంచురాయిలా కరిగిపోయాయి.

ఎంతసేపూ 'దాని' కోసమే పరితపించేది. చిరాకు పడేది?

ఓ రోజు టి.వి. బద్దలుకొట్టింది.... వి.సి.ఆర్.ను విసిరేసింది.... రెండుసార్లు ఆత్మహత్య చేసుకోబోయింది.... కాపాడాను. దగ్గరికి తీసుకుని ఓదార్చబోతే నన్ను నపుంసకుడు అని అర్థం వచ్చే అరబ్బీ భాషా పదంతో తిట్టింది. సారీ.... గౌరవించింది!

నేను వాలీబాల్‌లో స్టేట్ ఛాంపియన్ షిప్ గెలిచి గోల్డ్‌మెడల్ తెస్తే నిర్లిప్తంగా నా ఛాతి కేసి చూసింది.... పదివేల రూపాయలతో నెక్లెస్ చేయిస్తే నిరాసక్తంగా బీరువాలో దాచింది. మా బ్యాంక్‌లో 'మెరిటోరియస్' సర్వీస్ చేసానని కాంప్లిమెంటొచ్చిందని చెప్తే నిశ్శబ్దంగా విని ఊరుకుంది! కారణం- తను కోరుకున్న ఆ ఒక్కటీ లేదు కనక!

ఇప్పుడు చెప్పండి.... లవ్ విదౌట్ సెక్స్ కెనాట్ ఎక్జిస్ట్! అందుకే నన్ను ప్రేమించిన కాదు ప్రేమించానని అనుకున్న మేరీ సెక్స్ కోసం వేరేవాడితో లేచిపోయింది!

కానీ, మేరీతో ఈ ఆర్నెల్లు గడిపినంత కాలం మీతో కేవలం ఫ్రెండ్లీగా మాత్రమే ఉన్నాను.... ఆ 'పక్కటి' లేకుండా. అయినా నేనంటే మీకు....

అదేంటి ఆంటీ.... ఆంటీ.... అలా దగ్గర కొచ్చేస్తున్నారు........ అబ్బ!.... ఏంటిది.... ఊఁ.... ఎప్పటిలా ఎంత స్వీట్‌గా ఉన్నారు! ప్చ్!.... ఉండండి.... ఆగండి.... ఆగండంటుంటే.... ఆఁ.... జస్ట్ ఎ మినిట్....!

ఈ తాళి మీ మెడలో కట్టనా....

మనసా.... వాచా.... మాత్రమే కాదు—

"ఇలా" కూడా....

## కథన కుతూహలమంటే...

ఈ కథలో ఒక పాత్ర మరో పాత్రతో మాట్లాడుతూ వుంటుంది. అవతలి పాత్రే కాదు- ఏ పాత్రా మాట్లాడదు. రచయితకూడా మాట్లాడదు. కేవలం "ఏకపాత్రా కథనం". అదే మోనోలాగ్ నేరేషన్".... కథా రచనలో ఇదో ఎక్స్‌పెరిమెంట్.

—ఎడిటర్

## మీట్ ది రీడర్స్



పేరు- పి. శ్రీలత
ఊరు—పరకాల
హాబీలు- రేడియో వినటం, సీరియల్స్ చదవడం



పేరు- డి.వి. సీతాలక్ష్మి
ఊరు- కందుకూరు
హాబీలు- పుస్తకపఠం, కవితలురాయటం



పేరు : డి. శ్రీనివాస్
ఊరు : (హైదరాబాదు)
హాబీలు : బాగా చదివి పైకిరావటం. రేడియో వినడం.



పేరు- వడ్డెసుశీల
ఊరు- వెంకటాపురం
హాబీలు- కవితలు రాయడం, కలం స్నేహం



పేరు- టి. రమాదేవి
ఊరు- హైదరాబాదు
హాబీ- పత్రికాపఠనం, క్రికెట్ చూడటం